పత్రికా ప్రకటన-1 వై.రామవరం,ఏప్రియల్ 19,2018,

జిల్లా కలెక్టరు కార్తికేయ మిశ్రా జిల్లా కలెక్టరుగా భాద్యతలు స్వీకరించి ఒక సంవత్సరకాలము పూర్తి చేసిన సందర్భంగా గిరిజన ప్రాంతానికి వరాలజల్లు కురిపించారు. గురువారం జిల్లా కలెక్టరు కార్తికేయ మిశ్రా వై.రామవరం మండలం శేషరాయివరకు ట్రక్కింగ్ చేసి గ్రామంలో పర్యటించారు. ఈ సందర్భంగా ఆయన స్దానికంగా ఏర్పాటుచేసిన సభలో జిల్లా కలెక్టరు కార్తికేయ మిశ్రా మాట్లాడుతూ వై.రామవరం నుంచి మఠం భీమవరం మీదుగా గుర్తేడు వరకు ప్రతిపాదించిన రోడ్డు నిర్మాణానికి లెఫ్ట వింగ్ ఎక్ట్రీమిజం క్రింద అటవీ అభ్యంతరాలు పరిష్కరించి త్వరలో రోడ్డు నిర్మాణపనులుకు ప్రారంబించనున్నట్లు ఆయన తెలిపారు. ప్రస్తుతం జాయింట్ సర్వే కొనసాగుతోందన్నారు. ఈరోడ్డు నిర్మాణం మూలంగా వై.రామవరం మండల కేంద్రాన్ని కేవలం 30 కిలోమీటర్ల పయనించి చేరుకునే అవకాశం ఏర్పడుతుందని ఇప్పటివరకు సుమారు 150 కిలోమీటర్ల మేర పయనించి మండల కేంద్రాన్ని చేరుకోవడం జరిగేదన్నారు. శైషరాయి గ్రామంలో 65 మంది కొండరెడ్లుగిజనులు 20 కుటుంబాలుగా ఏర్పడి జీవిస్తున్నారన్నారు. ఈ ప్రాంతంలో వున్న వాటర్‌పాల్స్ కేంద్రాన్ని టూరిజం క్రింద ట్రక్కింగ్ స్పాట్‌గా తీర్చిదిద్దడం జరుగుతుందన్నారు. ఇప్పటివరకు జిల్లా కలెక్టర్లు ఎవరూ ఈ ఆవాసాన్ని సందర్శించి ఉండలేదని తెలిపారు. ఉపాధిహామీ అనుసందానంలో గ్రామంలో 4 సిమ్మెంట కాంక్రీట్ రోడ్లు నిర్మాణాలను మంజూరు చేసినట్లు ఆయన తెలిపారు. అలాగు ఇద్దరు యువకులకు రెండు జీపులును టూరిజం ద్వారా మంజూరు చేయనున్నట్లు తెలిపారు. చంద్రన్న భీమామెజన పథకాన్ని ఆవాసంలో అందరి కొండరెడ్డకుటుంబీకులుకు వర్తింపజేసినట్లు ఆయన తెలిపారు. పశుసంవర్దక శాఖ ద్వారా రెండు పెరటికోళ్ల యూనిట్లు పంపిణీ చేసామని, అలాగే రెండు మేకలు యూనిట్లు గిరిజన లబ్దిదారులుకు ఈ సందర్భంగా పంపిణీచేయడం జరిగిందన్నారు. ముగ్గురు రైతులకు వ్యవసాయాంత్రీకరణ పనిమునిట్ల అయిన స్పేయర్లు అందించడం జరిగిందన్నారు. వై.రామవరం, యార్లగడ్డ గ్రామాలకు జాతీయ గ్రామీణ ఉపాధి హామీ క్రింద గ్రామపంచాయితీ భవనాలు మంజూరు చేసామన్నారు. జిల్లా కలెక్టరుగా భాద్యతలు స్వీకరించి ఒక ఏడాది కాలము పూర్తి అయిన సందర్బంగా ఏజెన్సీప్రాంతాన్ని అభివృద్ధి చేయాలన్న సంకల్పంతో పలు కార్యక్రమాలు స్దానికంగా చేపట్టడానికి అవకాశాలు వచ్చాయన్నారు. గిరిజన సమస్యలు తెలుసుకొని రేషన్‌కార్డులు దగ్గరలోని డిఆర్ డిపోఅయిన యార్లగడ్డకు మార్చడం జరుగుతుందన్నారు. అంగన్ వాడీ కేంద్రాన్ని మంజూరు చేస్తామని,అలాగే కమ్యూనిటీ హాలును మంజూరు చేయడం జరుగుతుందని, 39 మందికి కులదృవీకరణ పత్రాలు అందించడం జరిగిందన్నారు. మంచినీటి పథకాన్ని స్దానికంగా ఏర్పాటుకు చర్యలు తీసుకోవడం జరుగుతుందన్నారు. ఈ సందర్బంగా ఆ గ్రామానికి చెందిన పెద్ద వృద్దురాలు కాళ్లు జిల్లా కలెక్టరు కార్తికేయ మిశ్రా కడుగగా ఆమె జిల్లా కలెక్టరువారి దీవించిందని సబ్‌కలెక్టరు డాక్టరు వి.వినోదకుమార్ తెలిపారు. కొత్త గృహాలు మంజూరు చేయడం జరిగిందన్నారు. రచ్చబండ నిర్మాణానికి నిధులు మంజూరు చేస్తామన్నారు. తొలుత గిరిజన సాంప్రదాయం ప్రకారం జిల్లాకలెక్టరు వారికి కాళ్లు కడిగి గిరిజనులు స్వాగతం పలికారన్నారు. వాటర్‌ను సందర్శించారన్నారు. ఇద్దరు కళ్యాణ మిత్రలకు ట్యాబ్‌లు పంపిణీ చేసారన్నారు. ఈ కార్యక్రమంలో రాజమహేంద్రవరం నగర పాలక సంస్ద కమీషనరు వి.విజయరామరాజు, ఇఇ నాగేశ్వరరావు, తాహసిల్దారు యూసఫ్ జిల్లాని, ఎంపిడిఓ బాపన్నదొర. ఎంఇఓ ప్రసాదబాబు, ఎపిడి వెలుగు వై.సత్యనాయుడు, సర్పంచులు జి.పుట్టమ్మ, గుడ్డ సత్యవతి తదితరులు పాల్గోన్నారు. పోటోలు 10.

పత్రికా ప్రకటన -2 రంపచోడవరం ఏప్రియల్ 19,2018

గిరిజన గ్రామాలలో మలేరియా, మాతాశిశుమరణాలు సంభవించకుండా వైద్యాదికారులు, స్త్రీశిశు సంక్షేమశాఖాధికారులు సమన్వయం వహించాలని ఐటిడిఏ పి.ఓ. నిషాంత్‌కుమార్ ఆదేశించారు. గురువారం స్దానిక ఐటిడిఎ సమావేశపుహాలులో వైద్యాదికారులుతో సమావేశం నిర్వహించి మాతాశిశుమరణాల రేట్లు, ఎన్.ఆర్ హెచ్ ఎం నిదులు, హెచ్.డి.ఎస్ నిధలు, జెఎస్ఎస్వై, జెఎస్ఎస్కె, మలేరియా వ్యాదులు నియంత్రణ, ఆఎసుపత్రి ప్రసవాలు, గర్భిణీలును మొదట్లోనే గుర్తించి పాలోఅప్ చేయడం.పౌష్టికాహారాలు లోపాలు సరిద్దిద్దేందుకు చేపట్టాల్సిన చర్యలు ఐరిస్కు గర్భిణీలుకు సంబందించి ప్రసవప్రణాళికలు రూపోందించడం, తదతర అంశాలపై సమీక్షించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మాతా శిశు మరణాలు, మలేరియా వ్యాధులకు సంబందించిన మరణాలు సంభవించకుండా అందరూ సమన్వయంతో పనిచేయాలని ఆదేశించారు. సీజనల్ వ్యాదులు, మలేరియా వ్యాదులు నియంత్రణలో తొలిదశనుంచి అప్రమత్తంగా వ్యవహరించాలే తప్ప ఆఖరి నిమిషములో అప్రమత్తమైన ఉపయోగం ఉండదన్నారు. అలాగే తొలిదశలోనే గర్భిణీలను నమోదు చేసుకొని అన్ని దశలవారీ చెకప్‌లు నిర్వహించాలన్నారు. ఇమ్యూనైజేషన్ కార్యక్రమాలు క్రమం తప్పకుండా నిర్వహించి ప్రాణాంత వ్యాదులు బారినుంచి కాపాడాలన్నారు. మలేరియా నియంత్రణకొరకై ప్రస్తుతం పిచికారి ప్రక్రియ నిర్వహించడం జరుగుతోందని, అందరూ ఇండ్లలోపల భాగంలో పిచికారి నిర్వహించుకుంటున్నారా లేదా అనేది అదికారులు పర్యవేక్షించాలన్నారు. రక్తహీనత నివారణకు అన్నిచర్యలు తీసుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా వైద్యఆరోగ్యశాఖాదికారి కె చెంచయ్య, అదనపుడిఎంహెచ్ఓ కె అప్పారావు, డి,ఐ.ఓ మల్లిక్ డిప్యూటీ డిఎంహెచ్ఓ పులయ్య, వైద్యాదికారులు, ఎంపిహెచ్ఓలు, సూపరుమైజర్లు సబ్‌యూనిట్ అదికారలు తదితరులు పాల్గొన్నారు.